## ఉద్యమాల వేగుచుక్క..

# కా.బోడెపూడి

- నేడు మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వర్ధంతి



- రాజకీయాలకు వన్నెలద్దిన మార్క్సిస్టు మహానేత
- మధిర నియోజకవర్గంలో తొలి హ్యాట్రిక్ ఎమ్మెల్యే
- జీవితాంతం పేదల పక్షపాతిగా అవిశ్రాంత పోరాటం

3 లో

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 05, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



### అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు

# పటిష్ట ఏర్పాట్లు

- కలెక్టర్ వీపీ.గౌతమ్

**ఖమ్మం, ఆగస్టు 4-కెరటం న్యూస్:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వంటి అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా రూపకల్పన పై రాజాకీయ పార్టీల ప్రతినిధులు వారి అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ఓటరు జాబితాను ఈ నెల 21 అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 1350 కంటే ఎక్కువ ఓటర్ల సంఖ్య వున్నా పోలింగ్ కేంద్రం పరిధిలో అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని, మిగతా 2లో..

## నామ గళంతో

# దద్దరిల్లిన లోక్‌సభ

- ఎరువుల సమస్యపై గర్జించిన తెలంగాణా బిడ్డ నామ
- అన్నదాతలు గురించి మాట్లాడితే ఉలుకెందుకు?
- తెలంగాణా సహా దేశ వ్యాప్తంగా యూరియా నిల్వలు ఏవి?
- ఎరువుల సరఫరా లేక కేంద్రంపై నామ ఫైర్
- నూతన యూరియా పాలసీ ఏమైంది?
- లోక్ సభలో యూరియా సమస్యపై తీవ్రస్థాయిలో మండిపడిన ఎంపీ నామ




**న్యూఢిల్లీ/హైదరాబాద్/ఖమ్మం, ఆగస్టు 04 :**

లోక్‌సభలో శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు యూరియా సమ స్యను పెద్ద ఎత్తున లేవనెత్తి, ఎన్డీయే ప్రభు త్వంపై తీవ్ర స్ధాయిలో గళం విప్పి, మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ నామ యూరియా సమస్యపై తెలంగాణ బిడ్డగా అన్నదాతల తరపున తీవ్ర స్ధాయిలో గర్జించడం చర్చ నీయాంశమైంది. తెలంగాణాతో సహా దేశ వ్యాప్తంగా యూరియా సమస్యతో రైతాంగం అవ స్ధపడుతుంటే కేంద్రం ఏం చేస్తుందని నామ నిలదీ శారు. ఒక్క తెలంగాణలోనే కాకుండా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని అన్న దాతలు యూరియా లభించక తిప్పలు పడుతున్నా కేంద్రానికి పట్టకపోవడమేమిటని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. వ్యవసాయ సీజన్‌లో వ్యవసాయ రంగంలో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో మిగతా 2లో..

# డబ్బా పాలు వద్దు! తల్లిపాలు ముద్దు!

- గ్రామంలో ఇంటింటా గృహ సందర్శన..
- తల్లిపాల గురించి తల్లులకు అవగాహన..
- పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం..
- అంగన్వాడీ టీచర్ జర్పుల శాంతి..

**కారేపల్లి, ఆగస్టు 04, కెరటం న్యూస్**



కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామపంచాయతీ లో గల గిద్దవారి గూడెం టూ అంగన్ వాడి టీచర్ జర్పుల శాంతి శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, 24 నెలల పిల్లల తల్లులకు గృహ సందర్శన ద్వారా ఇంటింటికి వెళ్లి తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ శాంతి మాట్లాడుతూ.. తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఉన్న గర్భిణీలు, బాలింతలు, 24 నెలల లోపు పిల్లల తల్లులకు గృహ సందర్శన ద్వారా పుట్టిన బిడ్డకు వీలైనంత త్వరగా ముర్రుపాలు పట్టించాలని, రెండు సంవత్సరాల వరకు తల్లి పాలతో మిగతా 2లో..




## వామపక్షాల పోరాట ఫలితమే

# రైతు రుణమాఫీ

- ఆలస్యంగా చేసినా న్యాయమైన అన్యాయంతో సమానమే..
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

2 లో

### నామ గళంతో

# దద్దరిల్లిన లోక్‌సభ

(మొదటిపేజీ తరువాయి..)

రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతు న్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్రం ఏమి పట్టనట్లు వ్యవహరించ డమేమిటని ధ్వజ మెత్తారు. తెలంగాణాతో సహా దేశ వ్యాప్తంగా యూరియా కొరత నివారించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నించారు. రైతులం దరికీ యూరియా సరఫరా చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకున్నారో.. ఇందుకు సంబంధించి కేంద్రం వద్ద ఉన్న సమగ్ర ప్రణాళికను వెల్లడించాలని నామ పట్టుబట్టారు. తాను యూరియా సమస్యపై వివరాలు అడిగితే కేంద్రం సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. అసలు దేశ వ్యాప్తంగా ఎంత యూరియా కావాల్సి ఉంది? ఇందుకు సంబంధించి కేంద్రం వద్ద ఉన్న కార్యాచరణ ఏమిటని ప్రశ్నించారు. యూరియాపై సబ్సిడీకి సంబంధించి గత ఐదేళ్లలో రాష్ట్రాలకు ఇచ్చిన సబ్సిడీ మొత్తం వివరాలను రాష్ట్రాలు, కేంద్ర ప్రాంతాల వారీగా సమగ్రంగా ఇవ్వాలని కోరితే అసమగ్రంగా ఇచ్చారని, ఇది కరెక్ట్ కాదన్నారు. నూతన యూరియా పాలసీ విధానం తీసుకువచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఏం ప్రగతి సాధించారో తెలియజేయాలని కేంద్రాన్ని గట్టిగా నిలదీశారు. సప్లిమెంటరీ ప్రశ్న అడుగుతూ రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో మాట్లాడితే ఆక్షేపిస్తున్నారని, దేశంలో అన్నదాతల ఆక్రందనలను కేంద్రం దృష్టికి తీసుకువస్తుంటే రాజకీయాలు చేస్తున్నారని అనడం సబబుగా లేదన్నారు. దేశంలో ఎక్కడా 100 శాతం యూరియా సరఫరా జరగడం లేదన్నారు. దిగుమతులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియ జేయాలని నామ డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు యూరియా అందించేందుకు తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎరువుల శాఖా మంత్రి మన్సుఖ్ మాండవియ ఇచ్చిన సమాధానంపై నామ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఎరువులపై రాష్ట్రాల వారీగా ఇచ్చిన సబ్సిడీ వివరాలను అడిగితే సమగ్ర సమాచారం ఇవ్వకుండా సింపుల్‌గా ఇవ్వడాన్ని తప్పుబట్టారు. ఎరువులను స్వదేశీయంగా ఉత్పత్తి చేయడంతో పాటు దిగుమతుల ద్వారా యూరియా సరఫరాను మెరుగుపర్చడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పుకొచ్చారు. నూతన యూరియా ఫాలసీ దేశాన్ని స్వయం సమృద్ధిగా చేయడానికి దోహదపడుతుందన్నారు. 2018-19లో ఎరువులపై రూ.73,435.21 కోట్ల సబ్సిడీ ఇచ్చామన్నారు. అలాగే 2021-22లో రూ. 1,57,640.09 కోట్లు, 2022-23లో రూ .2,54,798.93 కోట్లు సబ్సిడీగా ఇచ్చినట్లు చెప్పిన కేంద్ర మంత్రి రాష్ట్రాలు,కేంద్ర ప్రాంతాల వారీగా గణంకాలు వెల్లడించకపోవడం పట్ల ఎంపీ నామ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

### డబ్బా పాలు వద్దు!

# తల్లిపాలు ముద్దు!

(మొదటిపేజీ తరువాయి..)

పాటు వారు తీసుకునే అదనపు ఆహార పదార్థాల ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టించాలని, ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం అని తెలియజేశారు. తల్లిపాలు బిడ్డకు పట్టించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులను వివరించారు. తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందని, తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి, బిడ్డకి అద్భుతమైన ఉపయోగాలు ఉంటాయని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలు, బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉండం రాదా, అంగన్వాడి టీచర్లు అన్నమ్మ, అంగన్ వాడి ఆయా సింగమ్మా, గర్భిణీలు గాయత్రి, నవ్య, బాలింతలు స్వరూప, శిరీష, తల్లులు వాణి, నవిత, ఇందు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





### అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు

# పటిష్ట ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి..)

మొత్తం జిల్లాలో 16 నూతన పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 65 పోలింగ్ కేంద్రాలను మరో చోటుకు మార్చడం, 36 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదనలు చేశామన్నారు. ఓటర్లు వారి పోలింగ్ కేంద్రాన్ని జాబితాలో సరిచుకోవాలని తెలిపారు. జిల్లాలో 1439 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో ఖమ్మం నియోజక వర్గంలో 341, పాలేరు నియోజక వర్గంలో 289, మధిర నియోజకవర్గంలో 268, వైరా నియోజకవర్గంలో 252, సత్తుపల్లి నియోజకవర్గంలో 289 ఉన్నాయని తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం అర్బన్, రూరల్ తహశీల్దార్లు శైలజ, రామకృష్ణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, బిఎస్పి పార్టీ ప్రతినిధి మిరియాల నాగరాజు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ(యం) పార్టీ ప్రతినిధి సత్యనారాయణ, సిపిఐ పార్టీ ప్రతినిధి సింగు నర్సింహారావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సలీం, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చింతనిప్పు కృష్ణ చైతన్య, టిడిపి పార్టీ ప్రతినిది కృష్ణ ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షాల పోరాట ఫలితమే రుణమాఫీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అనేక దఫాలుగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేయాలని ఆందోళన పోరాటంలో కార్యక్రమాలు నిర్వహించాయని, వామపక్ష పార్టీల పోరాటపరితంగానే రైతు రుణమాఫీ జరిగిందని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం నాడు పార్టీ ఖమ్మం అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ మరియు ఇతర వామపక్ష పార్టీలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేయాలని పోరాటాలు నిర్వహించామని తెలియజేశారు. ఈ నెలలో కూడా రైతుల రుణమాఫీ కోసం పోరాట కార్యక్రమాన్ని రూపొందించామని అన్నారు. రైతు రుణమాఫీని ఆహ్వానిస్తున్నామన్నారు. కానీ ఈ రుణమాఫీ వల్ల పూర్తి స్థాయిలో రైతులకు న్యాయం జరగడం లేదని అన్నారు. రుణమాఫీ ఆలస్యం చేయడం వల్ల రైతులకు అసలుతో సమానంగా వడ్డీ కూడా పెరిగిందని అన్నారు. సకాలంలో రుణమాఫీ జరగకపోవడం వల్ల రైతులు కొత్త రుణాలు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని దానివల్ల ప్రైవేటు వడ్డి వ్యాపారాల వద్ద నుండి అధిక వడ్డీలకు రైతులు అప్పులు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. దీనివల్ల రైతులు అప్పుల భారం పెరిగిందని తెలిపారు. ఆలస్యంగా చేసిన న్యాయమైన అన్యాయంతో సమానమేనని వారు పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాల కోసం బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిసిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతి రావు, పిన్నిటి రమ్య, త్రి టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నాయకులు గౌస్, పత్తిపాక నాగసులోచన, భాగం ఆజిత, గుగులోత్ కుమార్, కారుమంచి పవన్ తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ ఇంద్రధనుస్సు సూక్ష్మ ప్రణాళికా కార్యాచరణను

# పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 4-కెరటం న్యూస్:

మిషన్ ఇంద్రధనుస్సు సూక్ష్మ ప్రణాళికా కార్యాచరణ ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమ అమలుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతాశిశు సంరక్షణలో భాగంగా ప్రాణాంతక వ్యాధుల నుండి గర్భిణులు, చిన్నారులను కాపాడేందుకు టీకాలు వేసే కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 0-5 సంవత్సరాల పిల్లలు 114802 మంది ఉన్నట్లు ఆయన అన్నారు. మిషన్ ఇంద్రధనుస్సు అమలుకు మొదటి విడతగా ఆగస్టు 7 నుండి 12 వరకు, రెండో విడత సెప్టెంబర్ 11 నుండి 16 వరకు, మూడో విడత అక్టోబర్ 9 నుండి 14 వరకు కార్యాచరణ చేసినట్లు ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో 285, గ్రామీణ ప్రాంతాల్లో 1432 మొత్తంగా 1717 మంది డ్రాప్ అవుట్ పిల్లలు, గర్భిణులు ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 61, గ్రామీణ ప్రాంతాల్లో 476 సెషన్స్ చేపట్టి, మిషన్ ఇంద్రధనుస్సు అమలుచేయనున్నట్లు ఆయన అన్నారు. లక్ష్యం మేరకు ప్రతి ఒక్కటి టీకాలు అందేట్లుచర్యలు తీసుకోవాలని, సంచార జాతులు, పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికులకు టీకాలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మీసేల్స్, రూబెల్లా ను దేశం నుండి పారద్రోలడానికి రోడ్ మ్యాప్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బీ.మాలతి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, ప్రాజెక్ట్ అధికారులు డా.ప్రమీల, డా.సైదులు, సర్వేలెన్స్ వైద్యాధికారి డా.ప్రశాంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాల వేగుచుక్క..
# కా.బోడెపూడి



- రాజకీయాలకు వన్నెలద్దిన మార్క్సిస్టు మహానేత
- మధిర నియోజకవర్గంలో తొలి హ్యాట్రిక్ ఎమ్మెల్యే
- జీవితాంతం పేదల పక్షపాతిగా పోరాటం
- నేడు మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వర్ధంతి

వనం నాగయ్య, కెరటం న్యూస్





**రాజకీయం అంటే** ఓట్లు, సీట్లే కాదు.. పేద ప్రజల కష్టాలను పంచుకుని వారికి అండగా నిలవడమేనని నిరూపించిన ఆయన పోరాట పటిమ, అభ్యుదయ భావాలు నేటి సమాజానికి దిక్సూచీ.. ముచ్చటగా మూడు సార్లు ఎమ్మెల్యే, అందునా రెండు దఫాలు శాసనసభా పక్షనేత.. అయినా ఇంచుకైనా కనిపించని ఢాంబికం. దర్పం, హంగూ ఆర్భాటాలేవీ ఆయన దరిచేరవు. ఎంత పెద్ద మోదాలో ఉన్నా సరే.. ప్రజలతోనే కలిసుండే గుణం. రాజకీయాలకు వన్నెలద్దిన మహానాయకుడు ఆయన.. ఆయన భౌతికంగా ఈ లోకం వీడి రెండున్నర దశబ్దాలు దాటినా ఆయన పేరు నేటికీ ఉమ్మడి రాష్ట్రంలో మార్మోగిపోతూనే ఉంటుంది. ఇన్ని సుగుణాలున్న వ్యక్తి మరెవరో కాదు.. విలువైన మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథంలా మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) తరపున తొలి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కీర్తి కెక్కిన కా.బోడెపూడి వెంకటేశ్వరరావు. జీవితాంతం పేదల పక్షపాతిగా అవిశ్రాంత పోరాటం నడిపిన స్ఫూర్తి ప్రదాత కా.బోడెపూడి వర్ధంతి నేడు. జిల్లా వ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పించేందుకు గాను కామ్రేడ్లు సిద్ధపడుతున్నారు. కా.బోడెపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

### విలువైన మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథం కా.బోడెపూడి

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు మరణించి నేటికి సరిగ్గా 26 ఏళ్ళు. సి.పి.ఎం. శాసనసభాపక్ష నేతగా, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా సి.పి.ఎం. జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధునిగా, ప్రజానాట్యమండలి బాధ్యులుగా వివిధ రకాల బాధ్యతలు నిర్వర్తించారు. అన్ని బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. జిల్లా ప్రజలందరూ ఆయనను ఆప్యాయంగా బోడేపూడి అని పిలుస్తారు. వైరా మండలం, గండగలపాడు గ్రామంలో సాధారణ పేద రైతు కుటుంబంలో కామ్రేడ్ బోడేపూడి జన్మించారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు ఆయన బాల్య దశలోనే సమాజ గమనాన్ని అధ్యయనం చేశారు. ఆనాడు నిజాం ప్రభుత్వం, రజాకారు సైన్యాలు సాగిస్తున్న దారుణ అకృత్యాలు, మారణకాండ ఆయనను ఆలోచింపచేశాయి. ఈ పాలనకు వ్యతిరేకంగా పనిచేయాలని అనుకొన్నాడు. ఆ సమయంలో మధిర ప్రాంతంలో ఉధృతంగా సాగుతున్న నిజాం వ్యతిరేక పోరాటం కూడా ఆయనను ఉత్తేజపరచింది. కామ్రేడ్ బోడేపూడి కొరియర్ బాధ్యతలు తీసుకొన్నారు. విప్లవ జీవితం ప్రారంభంలోనే ఆయన తన సహచరులుగా ఉన్న గరిడేపల్లి వెంకటేశ్వరరావు, చింతలపూడి జగ్గయ్యలతో కల్సి ఆ ప్రాంతంలో పేదలను దోచుకొనే పద్ధతులయిన జట్టీలకు, తవ్వనాగులుకు వ్యతిరేకంగా పోరాడారు. పాలేర్ల సంఘాలు పెట్టారు. పాలేర్లతో చేయిస్తున్న వెట్టికి వ్యతిరేకంగా పోరాడారు. జీతాలు పెంచాలని, పని గంటలు తగ్గించాలని పాలేర్లతో సమ్మెలు చేయించారు. వారిని జాగృత పరచటానికి రాత్రి పాఠశాలలు నడిపారు.

### అవిశ్రాంత పోరాట వీరుడు..

బాధ్యతలు నిర్వర్తించే క్రమంలో అనారోగ్యం, ఆర్థిక బాధలు, కుటుంబ సమస్యలు, నిర్భంధాలు ఇవేవీ ఆయనను నిలువరించలేకపోయాయి. బాధ్యతలను సమర్ధవంతంగా, నిబద్ధతతో నిర్వర్తించే ఆయన అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారు. జిల్లా కార్యదర్శిగా 12 సం.లు పనిచేశారు. కార్యదర్శిగా వున్నా, కార్యదర్శివర్గ సభ్యునిగా వున్నా జిల్లాలో అతివాద, మితవాద గ్రూపులు ఉద్యమాన్ని బలహీనం చేయాలని చేసే ప్రయత్నాలను నిరోధించటంలో నూ, పార్టీలో వచ్చే అన్యవర్గ ధోరణులు ఎదిరించటంలోనూ చిర్రావూరి, రావెళ్ళ, మంచికంటిలతో కల్సి బోడేపూడి చేసిన ప్రయత్నం అనన్య సామాన్యం. భద్రాచలం ప్రాంతంలో ఉగ్రవాదులు ఉనికి కోసం పాకులాడుతూ, గిరిజనులలో చైతన్యాన్ని కలిగించి పోరుబాట పట్టిస్తున్న బండారు చందర్‌రావు, బత్తుల భీష్మారావు, పులి రామయ్య, శ్యామల వెంకటరెడ్డి తదితరులను తమకు అడ్డుగా వున్నారని హత్య చేశారు. ఆ సమయంలో అక్కడి కార్యకర్తలలో పోరాట పటిమను కలిగించి, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని నిలబెట్టారు. నడిపారు. శాసన సభ్యులుగా బోడేపూడి మధిర నియోజకవర్గానికి 3 పర్యా యాలు ఎన్నికైనారు. 12 సం.లు పనిచేశారు. అందులో 7 సం.లు శాసనసభాపక్ష నేతగా కూడా పనిచేశారు. మధిర నియోజకవర్గానికి ఆర్థిక పునాదిగా వున్న వ్యవసాయ రంగం పై, ప్రధాన సమస్యగా వున్న త్రాగునీటిపై కేంద్రీకరించి పనిచేశారు.



### తొలి హ్యాట్రిక్ నమోదు చేసిన ప్రజానాయకుడు

మధిర నియోజవర్గంలో తాను పోటీచేసిన మూడు సార్లు హ్యాట్రిక్ విజయాలు సాధించి మార్క్సిస్టు పార్టీ ఎమ్మెల్యేగా శాసనసభలో తన గళం విప్పారు. ప్రతిపక్షపార్టీ నేతగా సమర్దవంతమైన పాత్ర పోషించి ప్రజల తరపున ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించారు. మొట్టమొదటి సారిగా 1967 లో సీపీఐ(ఎం) తరపున మధిర నియోజక వర్గానికి పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి దుగ్గినేని వెంకయ్య చేతిలో 10,404 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. తదుపతి 1972లో కాంగ్రెస్ అభ్యర్ది దుగ్గినేని వెంకట్రావమ్మ పై సీపీఐ(ఎం) అభ్యర్దిగా పోటీచేసి రెండో సారి 17,342ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అనంతరం 1983లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి మంత్రి శీలం సిద్ధారెడ్డి(కాంగ్రెస్)పై పోటీచేసి 11,187ఓట్ల తేడాతో మూడోసారి ఓటమి చెందారు. అయినా ఏమాత్రం నిరాశ చెందకుండా పార్టీ ఆదేశాల ప్రకారం 1985లో జిల్లా తొలి మంత్రి శీలం సిద్ధారెడ్డిపై పోటీచేసి అప్పటి వరకు మధిర నియోజకవర్గం లో ఎవరూ సాధించని విధంగా ఏకంగా 51,104ఓట్లు సాధించి 9,068ఓట్ల మెజారిటీతో గెలుపు రుచి చూశారు. ఇక్క అక్కడినుండి వెనుదిరిగి చూడకుండా మరో రెండుసార్లు సీపీఐ(ఎం) తరపున విజయం సాధించా రు. అదే ప్రత్యర్ధి కాంగ్రెస్‌కు చెందిన శీలం సిద్ధారెడ్డిపై 1989లో రికార్డు స్థాయిలో 62,858ఓట్లు సాధించి 7,027 ఓట్ల మెజారిటీతో రెండో విజయాన్ని నమోదు చేశారు. చివరి సారిగా 1994లో శీలం సిద్ధారెడ్డిపైనే పోటీచేసి రికార్డు స్థాయిలో 68,578ఓట్లు సాధించి ఏకంగా 9,161 ఓట్ల మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు. అనంత రం అనారోగ్యంతో 1997లో మృతిచెందారు. ఆయన మర ణం అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో సైతం సీపీఐ(ఎం) అభ్యర్దిగా బరిలోకి దిగిన కట్టా వెంకటనర్సయ్య కూడా విజయం సాధించడం గమనించాల్సిన విషయం. బోడెపూడి విజయం సాధించిన హ్యాట్రిక్ విజయాల్లోనూ సాధించిన ఓట్లే అప్పటికి అత్యధిక ఓట్లు కావడం గమనార్హం.



### పదవులకు వన్నెలద్దిన మార్క్సిస్టు మణిపూస

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షునిగా అది తన బాధ్యత అనేవారు. వీలయినంత మేరకు పరిష్కారానికి ప్రయత్నించేవారు. కాకపోతే రైతులను ఉద్యమోన్ముఖులను చేసేవారు. నియోజవకర్గంలో 2 ప్రధాన బ్రిడ్జిలకు శంఖుస్థాపన చేస్తూ " దీనికి ఛీఫ్ ఇంజినీర్ బోడేపూడి " అని ఆనాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి వ్యాఖ్యానించారు. అదేవిధంగా నియోజవకర్గంలో 103 గ్రామాలకు నీరందించే బోడేపూడి సుజల స్రవంతి ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి తీసిపోని పద్ధతుల్లో తన నియోజకవర్గానికి సేవలందించిన " బోడేపూడి" పేరు ఈ పథకానికి పెడుతున్నాము అని ప్రకటించారు. టి.డి.పి, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాల కాలాల్లోనూ ఆయన సి.పి.ఎం. పక్ష నేతగా పనిచేశారు. 1945లో పార్టీ సభ్యుడిగా ఉన్నప్పటి నుండి 1997లో మరణించే వరకు ఐదు దశాబ్దాల జీవితాన్ని ప్రజా సేవకు, విప్లవ సాధనకు అంకితం చేసిన బోడేపూడి ధన్యజీవి.

### బోడెపూడి అంతిమయాత్రకు వేలాదిమంది..

బోడెపూడి మరణించారన్న వార్త తెలుసుకున్న ఉమ్మడి రాష్ట్రంలోని వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు వేలాదిగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాలకు చెందిన ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు కడసారి చూసుకుని బోడెపూడికి నివాళులు అర్పించారు. ఆదర్శ నాయకుడు బోడెపూడి ఆశయాలను కొనసాగిస్తామని పిడికిళ్లు ఎత్తి ప్రతినబూనారు. జోహార్ కా.బోడెపూడి అంటూ కన్నీటి నివాళులు అర్పించారు. కాగా నేటికీ ఆయన పేరున ఖమ్మం సుందరయ్య భవనంలో విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తూ భావిపౌరులను తీర్చిదిద్దుతున్నారు. ఖమ్మం, వైరా, మధిర ప్రాంతాల్లో ప్రతీ నెలా నిరుపేదలకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారు.

# పార్లమెంట్ ఆవరణలో బీఆర్ఎస్ ఎంపీల ధర్నా

- సేవ్ మణిపూర్ అంటూ ఎంపీల నినాదాలు
- ఢిల్లీ అర్డినెన్స్ రద్దుకు నామ డిమాండ్
- ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రభుత్వమే సుప్రీం: నామ నాగేశ్వరరావు




**న్యూఢిల్లీ, ఆగస్టు 04 :** మణిపూర్ పై చర్చ విషయంలో ఎన్డీయే ప్రభుత్వం కావాలని అవలంభిస్తున్న మొండి వైఖరిని నిరశిస్తూ శుక్రవారం న్యూఢిల్లీ పార్లమెంట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు, లోక్ సభ లీడర్ నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. సేవ్ మణిపూర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపీలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టులాంటి ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ బిల్లు అప్రజాస్వామికమని నిరశించారు. ఎన్డీయే ప్రభుత్వం పెడరిలిజాన్ని ఖూనీ చేస్తుందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే సుప్రీం అని నామ అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని కాదని, ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని నామ స్పష్టం చేశారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ కేంద్ర వైఖర్ని తీవ్రంగా వ్యతిరేకి స్తుందన్నారు.ఏ మాత్రం ప్రజాస్వామ్య విలువల మీద గౌరవం ఉన్నా సత్వరమే ఢిల్లీ ఆర్డినెన్స్ ను రద్దు చేయాలని నామ కేంద్రాన్ని కోరారు. ఈ ధర్నాలో లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పోతుగంటి రాములు, మన్నె శ్రీనివాసరెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, సంతోస్ కుమార్, బండి పార్ధసారధిరెడ్డి. సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దివికొండ దామోదర రావు, తదితరులు పాల్గొన్నారు.

# అపస్మారక స్థితిలో ఉన్న ఆరేళ్ల బాలిక ప్రాణాలు కాపాడిన కావ్య హాస్పిటల్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రామకృష్ణ పురం కి చెందిన 6సంవత్సరాల బాలిక కావ్య హాస్పిటల్స్ క్యాజువాలిటీకి అపస్మారక స్థితిలో రావడం జరిగిందని రక్తంలో షుగర్ లెవెల్-680ఉండగా కావ్య హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ యలముడి వెంటనే మధుమేహంకి ఆధునిక చికిత్స ప్రారంభించారని తెలిపారు. ప్రారంభించిన 48గంటలలో స్పృహ లో కి రావడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత ప్రాణాపాయం స్థితి నుండి కోలుకొని డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్ళడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కావ్య హాస్పిటల్స్‌లో అధునిక వైద్యం ఎండోక్రినాలజీ, జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ క్రిటికల్ కేర్, ఐ.సి.యు 24ి7 ఎమర్జెన్సీ సేవలు మరియు అత్యాధునిక లాబ్ అందుబాటులో ఉన్నాయన్నారు . కేసు సక్సెస్ అవ్వడం పట్ల కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్

**ఖమ్మం ట్రాఫిక్ సిఐ జి.అశోక్**

**ఆగస్టు 04, కెరటం న్యూస్**

ఖమ్మంలో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ జి అశోక్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 40 ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ మాట్లాడుతూ.. ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ వాహనానికి ఉండేలా చూసుకోవాలన్నారు. రవాణా వాహన చట్ట నిబంధనలకు లోబడి ప్రతి ఒక్క వాహనదారుడు వెహికల్ ను నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో, వాహనం పార్కింగ్ లో నిలిపినప్పుడు చోరీకి గురైన సమయంలో నెంబర్ ప్లేట్ లేకపోవడం వల్ల వాహనాన్ని గుర్తించడం కష్ట సాధ్యమవుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వారి వాహనాన్ని సంబంధించిన పూర్తి ఆధారాలను, ఇన్సూరెన్స్ ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాన్ని ఇవ్వవద్దన్నారు. ముఖ్యంగా వాహనాలకు సైలెన్సర్లను తొలగించి నడపడం నేరమన్నారు. దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అనంతరం నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు నెంబర్ ప్లేట్ తీసుకువచ్చి వారి వాహనానికి బిగించిన తర్వాతనే వారికి వాహనాన్ని అప్పగించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌ను కలిసిన

# ఎల్‌హెచ్‌పిఎస్ ప్రతినిధి బృందం

- వివిధ సమస్యలపై వినతి పత్రం సమర్పణ



**ఖమ్మం టౌన్, కెరటంన్యూస్:** టీవల ఖమ్మం జిల్లాకు బదిలీపై వచ్చిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్‌ను నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ప్రతినిధి బృందం మర్యాదగా పూర్వకంగా కలిసింది. బొకే అందించి, శుభాకాంక్షలు తెలిపింది. అనంతరం జిల్లాలో గల వివిధ సమస్యలపై ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించింది . ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ రఘునాధపాలెంలో బీసీ కులాలకు చెందిన గౌడ, పద్మశాలి లకు కుల సంతాల భవనాల కోసం స్థలాలను కేటాయించారని తెలిపారు. గిరిజనులు అధికంగా ఉన్నప్పటికీ వారికి ఏమాత్రం పట్టించుకోకుండా గతంలో గిరిజనులకు ఇచ్చిన భూములనే స్వాధీనం చేసుకుని వేరే కులాల వారికి కేటాయించడం జరిగిందన్నారు. రఘునాధపాలెం మండల కేంద్రంలో బంజారా భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గ్రంధాలయాలు, స్టడీ సర్కిల్స్ ఏర్పాటుకు భూమితో పాటు నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. వీటితోపాటు పువ్వాడ ఉదయ నగర్‌లో (కోయ చిలక రెవిన్యూ ) సర్వేనెంబర్ 192లో ప్రభుత్వం 21 92 ప్లాట్లను నిరుపేదలకు కేటాయించాలని భావిస్తే , కొంతమంది అధికారులు , ప్రజాప్రతినిధులు కలిసి అర్హులైన వారిని ఎంపిక చేయకుండా అనర్హులను ఆక్రమంగా ఎంపిక చేశారని ఆరోపించారు. ఇదే సమయంలో స్థానిక సర్పంచ్ స్థానిక ప్రజాప్రతితులు ప్లాట్లను అమ్ముకుంటున్నారు. కొంతమంది ప్లాట్లను కబ్జా చేసుకుంటున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జంపా నాయక్, జిల్లా కార్యదర్శి కొటేష్ నాయక్, నాయకులు రవీందర్ నాయక్, ఉపేంద్రవాయి, మహేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సతీష్ నాయక్, రాము నాయక్, నాగేశ్వర నాయక్, వీరన్న నాయక్, లక్ష్నాయక్ ఉన్నారు.

## తిరుమలాయపాలెంలో రామ్‌రెడ్డి శ్రీచరణ్ రెడ్డి పర్యటన

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** పాలేరు నియోజకవర్గ నాయకులు తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం కాంగ్రెస్ కార్యకర్త బుక్య రామచంద్రు కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు వాళ్ల ఇంటికి వెల్లి పరామర్శించిచడం జరిగింది. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వాళ్ల కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మనోధర్యాన్ని కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు యరబోలు శ్రీను, బొడ వెంకన్న, భూక్యా సురేష్, కందుకూరి వెంకటనారాయణ, హరినాథ్. రమేష్ నాయక్. సుబ్లేడు గ్రామ మాజీ సర్పంచ్ భూక్యవీరన్న స్కూల్ మాజీ చైర్మన్ భువనగిరి రమేష్. మధు. గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో భట్టి విక్రమార్క లేవనెత్తిన అంశాలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్లను రెగ్యూలరైజ్ చేయాలని అసెంబ్లీలో గలమెత్తిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్లకు నెలకు 2500 రూపాయల వేతనం మాత్రమే ఇచ్చి శ్రమదోపిడి చేయడం సరికాదని వారికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో 7లక్షల మంది చదువుతున్న గురుకుల విద్యార్థులకు మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో దాదాపుగా 700 గురుకుల పాఠశాలలకు భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్యన విద్యార్థలు తరగతి గదిలోనే చదువుతూ.. తరగతి గదిలోనే తింటూ.. తరగతి గదిలోనే నిద్రపోతున్నారు. ఇదేనా తెలంగాణ సాధించిన అభివృద్ధి అని సర్కార్ ను ప్రశ్నించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఉన్నప్పటికీ ఎందుకు గురుకులాలకు భవనాలు నిర్మించడంలేదని సర్కార్ ను నిలదీశారు

2013లో వేసిన డీఎస్సీ తప్పా ఇప్పటి వరకు టీచర్ల రిక్రూట్ మెంట్ చేయకపోవడం తగదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేల టీచర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు

తెలంగాణ రాష్టం వచ్చిన తరువాత రాష్ట్రంలో కార్పేరేట్, ప్రయివేటు పాఠశాలల ఫీజుల దోపిడి ఉండదని, నారయణ, చైతన్య విద్య సంస్థల దోపిడిని అరికడుతామని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ పాలకులు తొమ్మదిన్నర సంవత్సరాలు ఎన్ని విద్యాసంస్థల్లో ఫీజల దోపిడిని అరికట్టారని నిలదీశారు.

నారయణ, చైతన్య లాంటి కార్పోరేట్ విద్య సంస్థలు అనుమతులు లేకుండ పాఠశాలలు నడుపుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యను



మాఫీయాగా మార్చాయని ద్వజమెత్తారు.

రాష్ట్రంలో ఏ విద్య సంస్థలకు రెండు, మూడుకు మించి పాఠశాలలు ఉండొద్దని ఆదిశగా చర్యలు తీసుకొంటే చదువుకొని స్వయం ఉపాధి పొందాలనుకున్న నిరుద్యోగులు గ్రామాల్లో బడులు పెట్టుకొని బతుకుతారన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచన చేయాలన్నారు.

నేను పాదయాత్ర చేస్తున్న క్రమంలో వర్దన్నపేట నియోజకవర్గం మడికొండ గ్రామంలో గీత కార్మికుడు బైరి నాగన్న గౌడ్ అనే కార్మికుడు ఎదురొచ్చి మాకు ఉచితంగా ఏది ఇవ్వాల్సిన అవసరం లేదు. ఉచితంగా విద్య, వైద్యం అందించాలని కోరారు. సామాన్యులు కోరుకుంటున్న విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

పార్లమెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్టును తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఢిల్లీ, ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయడం వల్ల పేదలు లబ్ధి పొందుతున్నారని సభ ద్రుష్టికి తీసుకొచ్చారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 ఏండ్లు కావస్తున్న ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క యూనివర్శిటిని ఎందుకు ఏర్పాటు చేయలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు యూనివర్శిటీల్లో ఆచార్యుల నియామకం చేయకుండ నిర్వీర్యం చేస్తున్నదని ద్వజమెత్తారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీల్లో 2825 ఆద్యాపక పోస్టులకు గాను 873 మంది మాత్రమే పని చేస్తున్నారని 1952 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విసిలు, రిజిష్టర్స్ లేకుండ యూనివర్శిటీల నిర్వహణ ఏలా సాధ్యమన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు యూనివర్శిటీలకు అనుమతులు ఇస్తూ బార్లలాగా తెరిచితే బడుగు బలహీన వర్గాలు ఉన్నత చదవులు ఏలా చదువుకుంటారని సర్కార్ ను నిలదీశారు. ప్రైవేట్ యూనివర్శిటీలకు అనుమతులు ఇచ్చేప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్న నిబంధన పేర్కొనకపోవడం దారుణమన్నారు. ప్రైవేట్ యూనివర్శిటీలకు వేల సీట్లు అనుమతి ఇచ్చి ప్రభుత్వ యూనివర్శిటీలకు వందల సీట్లకు మాత్రమే అనుమతి ఇవ్వడం ఇదేమి వివక్ష. ప్రభుత్వ యూనివర్శిటీల్లో పేదలు చదువుకోవడం మీకు ఇష్టం లేదా? ప్రయివేటు యూనివర్శిటీల్లో ఉద్యోగాలు వచ్చేటువంటి కోర్సులు ప్రవేశపెట్టి లక్షల ఫీజులు దండుకుంటుండగా.. ప్రభుత్వ యూనివర్శిటీల్లో ఉద్యోగాలు వచ్చేటువంటి కోర్సులు ఎందుకు పెట్టడంలేదని నిలదీశారు. మీరు ఇలా చేస్తే బడుగు, బలహీన,దళిత, గిరిజన వర్గాలు ఏలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు.

దేశంలో తెలంగాణ రాష్ట్రం కింద నుంచి 6వ స్థానంలో ఉందని కేంద్రం ఇచ్చిన నివేదికలో ఉందని సభలో చూపించారు

28/07/2023న ప్రయివేటు మెడికల్ కలశాలలు ఫీజులను దోపిడి చేయడానికి అనుగుణంగా ఇచ్చిన జీవోపై ప్రభుత్వం పుణ సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీజు రియెంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల కళశాలల యజమాన్యాలు విధ్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం వల్ల ఉన్నత చదువులకు వెళ్లలేక అర్థాంతరంగా చదువులను ఆపేస్తున్న దుస్తితి నెలకొన్నది.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్య, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. వైద్య పోస్టులు భర్తీ చేయకుండ మెరుగైన వైద్యం అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటే ఏట్లా? వరద తాకిడితో మునిగిన ఇల్లు, ఆగ్ని ప్రమాదానికి గురై ఇల్లు కాలిపోతే ఎట్లా ఉంటుందో కార్పోరేట్, ప్రయివేటు ఆసుప్రతులకు వైద్యానికి వెళ్లిన పేద, సామాన్యుల పరిస్థితి అట్లనే ఉన్నది. కార్పోరేట్, ప్రయివేటు ఆసుపత్రుల దోపిడి మాఫీయాను మించిపోయిందన్నారు. వెంటనే దోపిడి అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హెరిటేజ్ బిల్డింగ్లో ఉన్న ఉస్మానియా ఆసుపత్రి పక్కన ఖాళీ స్థలం ఉన్నప్పటికి కొత్త భవనాలు ఎందుకు నిర్మించలేదన్నారు. హైదరాబాద్ చుట్టూ టిమ్స్ తరహాలో కార్పేరేట్ వైద్యం అందించే విధంగా 5 ఎస్ ద ఆసుపత్రుల నిర్మాణం చేస్తామని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. పాలకులకు కావాల్సిన నిర్మాణాలు మాత్రం త్వరగా కట్టుకుంటారు. కానీ పేదలకు ఉపయోగపడేటువంటి ఆసుపత్రుల నిర్మాణం చేయడానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం?

సభలో ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాలను మంత్రి హరీశ్రావు తప్పుగా చూపించే ప్రయత్నం చేయడం మాని లోపాలను సరిదిద్దుకుంటే ప్రజలకు మంచి చేసినవారవుతారు.

మనఊరు మన బడి పథకం కింద రాష్ట్రంలో 26వేల బడులకు గాను మొదటి విడతలో 9వేలు ఎంపిక చేసి ఏడాది కాలంలో కేవలం వెయ్యి బడులు మాత్రమే ప్రభుత్వం బాగు చేసిందన్నారు. మిగత బడులు బాగు చేయడానికి ఈ ప్రభుత్వానికి దశబ్ధాలే పడుతుందని ఎద్దేవా చేశారు.

## ఎస్ఎఫ్ఐ కొత్త కమిటీ ఎన్నిక

- **జిల్లా అధ్యక్షులుగా పునుకుల సుధాకర్, కార్యదర్శిగా తుడుం ప్రవీణ్**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన ఖమ్మం జిల్లా కమిటీని సుందరయ్య భవనంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పునుకుల సుధాకర్ జిల్లా కార్యదర్శిగా తుడుం ప్రవీణ్ అలాగే మరొక 23 మందితో జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకటేష్, ఎస్కె.పర్వీన్, వి.రాజు జిల్లా సహాయ కార్యదర్శులుగా వీరేందర్ సరళ, బెజవాడ సాయి శేషు, పి.సాయి లను ఎన్నిక చేశారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా సంగీత రాగిణి స్రవంతి ఉదయశ్రీ వెంకటేష్ ఉమేష్ సతీష్ నాగకృష్ణ వినయ్ యాకూబ్ అజయ్ పావని భాగ్యశ్రీ పూజిత తదితరులను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీకి అధ్యక్ష కార్యదర్శులకు పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.







## గ్రామపంచాయతీ వర్కర్లకు బానోతు విజయాబాయి సంఘీభావం

వనం నాగయ్య, కెరటం న్యూస్

జూలూరుపాడు మండల కేంద్రంలో గత 30 రోజుల నుండి గ్రామ పంచాయతీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోతు విజయభాయి గ్రామపంచాయతీ వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేయాలని మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించి. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనది అని కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని ఎల్లవేళలా. అండదండగా ఉంటానని. భవిష్యత్తులో గ్రామపంచాయతీ కార్మికులు తీసుకునే ఏ కార్యక్రమానికైనా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లేళ్ల వెంకట్ రెడ్డి, దుద్దుకూరు మధుసూదన్ రావు, పోతురాజు నాగరాజ్, ధారావత్ రాంబాబు, కోట కుమార్, తాళ్లూరు లక్ష్మయ్య, పోతురాజు సుదర్శన్,మంద దేవేందర్, మరికొందరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం 4 వీలర్ అల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో శుక్రవారం కరణగిరి మున్నేరు వరద బాధితులకు ఖమ్మం 4 వీల్లర్ అల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి సారంగపాణి పాల్గొని మెకానిక్లు అందరితో కలిసి వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు . సుమారు రెండు వేల మందికి నెలకి సరిపడే సరుకుల పంపిణి చేసామన్నారు . అనంతరం సారంగపాణి మాట్లాడుతూ యువకులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోష్కరంగా ఉందని అలాగే భవిష్యత్తులో ఇంతకంటే గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు . ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు . ఈ సందర్భంగా ఖమ్మం 4 వీల్లర్ అల్ టెక్నీషియన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఫోర్ వీలర్ ఆల్ టెక్నీషియన్ సభ్యులు సీబీస్ మోటార్స్ పాషా, సీత మోటార్స్ కిషోర్, కుషిమోటార్స్ అలీమ్ , కార్ ఎలక్రిషన్ అక్బర్ , మెకానిక్ పాషా మరియు తదితర మెకానికులు యూనియన్లు నాయకులు పాల్గొన్నారు.

